క్లుప్తంగా

మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలన



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డిప్యూటీ డీఈవో అప్పారావు

నర్సీపట్నం: మున్సిపాలిటీలోని వెంకునాయుడుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును డిప్యూటీ డీఈవో అప్పారావు పరిశీలించారు. శనివారం ఆయన ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో భోజనం చేశారు.

ప్రతి రోజు మెనూ ఏం పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇదే క్వాలిటీతో విద్యార్థులకు భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని విద్యార్థులకు సూచించారు. డిప్యూటీ డీఈవో పాటు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

220 మంది బైండోవర్



కేసులు నమోదు చేస్తున్న కానిస్టేబుల్

రోలుగుంట: మండలంలో ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు స్థానిక ఎస్ఐ ఎల్.సురేష్ తెలిపారు. గత ఎన్నికల సమయంలోను, గ్రామ దేవతల పండగల సందర్భంగా అల్లర్లకు కారణమైన వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్టు చెప్పారు. ఈ పది రోజుల్లో 220 మందిని బైండోవర్ చేసినట్టు తెలిపారు. శుక్రవారం బుచ్చింపేట, రోలుగుంట తదితర గ్రామాలకు చెందిన వారిని బైండోవర్ చేసినట్టు చెప్పారు. హింసాత్మకు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించినట్టు ఎస్ఐ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగుల కోసం ర్యాంప్‌లు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

మాకవరపాలెం: దివ్యాంగులు తమ ఓటు హక్కును సజావుగా వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని తహసీల్దార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మురళీమోహన్‌రావు తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం దివ్యాంగులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు అనువుగా ర్యాంపులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. దివ్యాంగులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇంకా ఎక్కడైనా ఓటు వేసేందుకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ శంకరరావు పాల్గొన్నారు.

జోరుగా తాచేరు వంతెన నిర్మాణ పనులు



వంతెన నిర్మాణ పనుల్లో కూలీలు

మాడుగుల: మండలంలో సాగరం నుంచి మాడుగుల వ్లైే దారిలో తాచేరుపై రూ.3.40 కోట్ల వ్యయంతో చేపట్టిన వంతెన నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే సుమారు 30 గ్రామాల రైతులకు మేలు జరుగుతుంది. వర్షాకాలంలో తాచేరులో నీరు అధికంగా ఉండడంతో దానిని దాటి పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. వంతెన పూర్తయితే ఆ కష్టాలు తీరుతాయి. మాడుగుల వారపు సంతకు చేరుకోవడానికి సులువుగా ఉంటుంది. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వల్ల తమ కష్టాలు తీరబోతున్నాయని పలు గ్రామాలు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆప్యాయంగా పలకరిస్తూ.. పథకాలను వివరిస్తూ..

జోరుగా ఎమ్మెల్యే ధర్మశ్రీ ప్రచారం



నీలకంఠాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రచారం చేస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం: పట్టణంలోని శివాలయం వీధి, కోట వీధి, గండికాలనీ ప్రాంతాల్లో శనివారం ఎమ్మెల్యే ధర్మశ్రీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మరిడితల్లి గుడి దగ్గర నుంచి ప్రచారాన్ని ప్రారంభించగా పెద్దసంఖ్యలో యువకులు, మహిళలు నీరాజనం పలికారు. పూలవర్షం కురిపించి, అడుగడుగునా హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రతి కుటుంబాన్ని ధర్మశ్రీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం ద్వారా ఆ కుటుంబం పొందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. లంచాలు లేకుండా సంక్షేమ పథకాలు ఇచ్చిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని ధర్మశ్రీ తెలిపారు. రూ.14కోట్లతో మినీ మంచినీటి రిజర్వాయరు నిర్మించి, చోడవరం పట్టణంలో ఇంటింటికీ కుళాయిలు ఇచ్చామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకి ఓటువేసి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ధర్మశ్రీ అభ్యర్థించారు. ఈ ప్రచారంలో వార్డు మెంబర్లు చిటికెల నాగేష్, చంద్రరావు, బొడ్డు ప్రసాద్, మహిళా ప్రతినిధులు విజయలక్ష్మి, అన్నపూర్ణ, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, మహిళా అధ్యక్షురాలు యర్రా దేవి జిల్లా మహిళా విభాగం కార్యదర్శి అల్లాడ భవానీ,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో టీడీపీకి గుణపాఠం చెప్పండి

బుచ్చెయ్యపేట: సంక్షేమం అంటే తెలియని టీడీపీ నాయకులకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి గేదెల శేషు తెలిపారు. బుచ్చెయ్యపేట మండల శివారు పంచాయతీ నీలకంఠాపురంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని ముందుగా గ్రామదేవత దుర్గాలమ్మ ఆలయం వద్ద పూజలు చేశారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ ప్రభుత్వ అవినీతి పాలన, జన్మభూమి కమిటీ నాయకుల దోపిడీ గురించి ప్రజలకు వివరించారు. రైతులు, డ్వాక్రా సభ్యులు, మహిళలు, నిరుద్యోగులు, యువకులను టీడీపీ నాయకులు ఎలా మోసం చేశారో తెలిపారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా అవినీతికి తావు లేకుండా నీతివంతమైన పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌ను, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, పార్టీ మండల అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, కోఆపరేటివ్ అధ్యక్షుడు బుదిరెడ్ల నాగభూషణం, మండల సచివాలయ కన్వీనర్ కె.అప్పలనాయుడు,మాజీ జెడ్పీటీసీ బుదిరెడ్ల అప్పారావు,సర్పంచ్‌లు పడాల నాగభూషణం,పెదిరెడ్ల మాణిక్యం,విజయ్‌కుమార్, ముచ్చకర్ల అప్పారావు,నాయకులురవి,మురళి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టి కృషి



వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును నర్సాపురం జంక్షన్ వద్ద కలిసిన చోడవరం వైఎస్సార్‌సీపీ నాయకులు

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు

చోడవరం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్యాలనాయుడు తన స్వగ్రామమైన తారువ వెళుతుండగా మార్గ మధ్యంలో చోడవరం మండలం నర్సాపురం వద్ద స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, పలువురు సర్పంచ్‌లు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ఫ్యాన్ గుర్తుపై ఓటువేసేలా ప్రచారం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక నాయకులు దుశ్శాలువాతో సన్మానించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గూనూరు శంకరరావు, దొడ్డి హనుమంతు, నగిరెడ్డి నారాయణమూర్తి, కూర్మదాసు మాలిబాబు, పిల్లల గోవింద, ముప్పిరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును సన్మానిస్తున్న కేజే పురం సర్పంచ్ రమణబాబు

డిప్యూటీ సీఎంకు సన్మానం

మాడుగుల రూరల్: వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును కేజే పురానికి చెందిన పలువురు నాయకులు శనివారం దుశ్శాలువాతో సన్మానించారు. సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కాళ్ల రాము, సీనియర్ నాయకుడు కాళ్ల అప్పలనాయుడు, ఏఎంసీ డైరెక్టర్ భీశెట్టి జగ్గప్పారావు, స్కూలు కమిటీ చైర్మన్లు మళ్ల కిశోర్, భూపతి శ్రీకాంత్, నాయకులు సూరిశెట్టి అచ్చిమినాయుడు, మాలినాయుడు, కాసుల జగ్గారావు, కాళ్ల జగన్, రాపేట శంకర్, ఆదారి శంకర్, ఎం.వి.సత్యనారాయణ, ఎన్.కామేషు, ఎం.అప్పారావు, ఆదారి భాస్కరావు, బాబ్జి, గంగునాయుడు, పైడినాయుడు,రూనీ,జయరామ్ పాల్గొన్నారు.

శాంతిని కాంక్షిస్తూ రన్ ఫర్ జీసస్

- ఎమ్మెల్యే గణేష్‌ను ఆశీర్వదించిన పాస్టర్లు



గొలుగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: గుడ్ ఫ్రైడేని పురస్కరించుకుని శాంతిని కాంక్షిస్తూ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పాస్టర్లు, దైవ జనులు అధిక సంఖ్యలో రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్నారు. సీబీఎం కాంపౌండ్ నుంచి బయలుదేరిన ర్యాలీ, అబిద్‌సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా పెదబొడ్డేపల్లి జంక్షన్‌కు చేరుకుంది. పెదబొడ్డేపల్లి మధుం వద్ద ర్యాలీకి కారులో వెళ్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఎదురుపడ్డారు. క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు ప్రమోద్‌కుమార్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.కొండలరావు ఎమ్మెల్యే విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మీ ఆశీస్సులు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకునేందుకు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. దేవుని ఆశీస్సులతో పాటు మీ ఆశీస్సులు అందించాలని క్రైస్తవ సోదరులను కోరారు. ఈ రన్‌లో అధిక సంఖ్యలో పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలో శనివారం రన్ ఫర్ జీసస్‌ను నిర్వహించారు. గొలుగొండ నుంచి జోగుంపేట వరకు ఈ ర్యాలీగా సాగింది. ఈ కార్యక్రమంలో గొలుగొండ చర్చి పాస్టర్ నతానీలు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, ఏఎల్‌పురం సర్పంచ్ లోచల సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మావులమ్మ ఆలయ ప్రారంభోత్సవం





మావులమ్మ మందిరంలో పూజలు చేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ

కె.కోటపాడు : కింతాడ పంచాయతీ జోగన్నపాలెంలో నూతనంగా నిర్మించిన మావులమ్మ ఆలయాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి ఈర్లె అనురాధ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, సర్పంచ్ బండారు ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు, కమిటీ సభ్యులు కుభిరెడ్డి అర్జున, ఈశ్వరరావు(వకీలు), వెంకునాయుడు, ముత్యాలనాయుడు, బండారు అప్పలనాయుడు, ఆదిరెడ్డి వెంకటరావు, శ్రీకాంత్ శ్రీను పాల్గొన్నారు.

ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీసుల కవాతు



చీడిగుమ్మలలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

గొలుగొండ: ప్రజలు శాంతియుతంగా ఉండాలని, ఎన్నికల సందర్భంగా తగాదాలకు దూరంగా ఉండాలని నర్సీపట్నం డీఎస్పీ జి.వి.ఆర్.మోహన్ తెలిపారు. శనివారం చీడిగుమ్మల, జోగుంపేట, కొత్త ఎల్లవరం తదితర గ్రామాల్లో ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్భయంగా ఓటు వేయవచ్చని, పోలీసులు నిత్యం ప్రజలకు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎస్ఐ కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.



నాతవరం : కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

నాతవరం: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు వీలుగా ఓటర్లకు భరోసా కల్పిస్తూ సాయుధ బలగాలు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా రూరల్ సీఐ హరి మాట్లాడుతూ ప్రజలకు ధైర్యం కల్పించేందుకు కవాతు నిర్వహించినట్టు చెప్పారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ములగపూడి, డి.యర్రవరం, తాండవ జంక్షన్, జిల్లేడిపూడి, ఎం.బి.పట్నం, గన్నవరం, మన్యపురట్ల, గుమ్మిడికొండ, నాతవరం గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎమ్మెల్యే గణేష్ పర్యటనలు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ గిరిబాబు

గొలుగొండ: ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వచ్చే నెల ఒకటి నుంచి గ్రామాల్లో పర్యటిస్తారని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ తెలిపారు. పాకలపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 1న ఏఎల్ పురం, కృష్ణదేవిపేట, కొంకసింగి, నాగాపురం, చోద్యం, లింగంపేట, గాదంపాలెం పంచాయతీల్లో ఉన్న ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. 5న కసిమి,ఎల్లవరం, గుండిపాల, చీడిగుమ్మల, రావణాపల్లి, పాకలపాడు, పుత్తడిగైరంపేట, ఏటిగైరంపేట, కొమిర గ్రామాల్లో నాయకులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ, మండల సచివాలయం సంఘం కన్వీనర్లు సంఘం అధ్యక్షుడు పాణీ శాంతారామ్, పాకలపాడు గ్రామానికి చెందిన నాయుకులు పాల్గొన్నారు.

నాలుగు పశువులు సజీవ దహనం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది



ప్రమాదంలో మృతి చెందిన ఆవులు



సంఘటన స్థలంలో బాధితుడిని పరామర్శిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: మండలంలోని చిన అప్పనపాలెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో పశువుల పాక దగ్ధమై, నాలుగు పశువులు సజీవ దహనమయ్యాయి. గ్రామానికి చెందిన దొండా గణేష్ పాడి ఆవులను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం తన ఆవులను గ్రామానికి సమీపంలో ఉన్న పశువుల పాకలో కట్టేసి ఉంచాడు. మధ్యాహ్నం పశువుల పాకకు దగ్గరలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షార్ట్ సర్క్యూట్ అయింది. నరికేసిన సరుగుడుతోట చెత్తలో నిప్పులు పడి మంటలు ఎగసిపడ్డాయి. పక్కనే ఉన్న గణేష్ పశువుల పాకకు మంటలు వ్యాపించాయి. గ్రామస్తులు మంటలను ఆర్పే లోపే పశువుల పాక దగ్ధమైంది. అందులో ఉన్న రెండు పాడి ఆవులు, రెండు పెయ్యిలు సజీవ దహనమయ్యా యి. ఒక ఆవు తీవ్రంగా గాయపడింది. చోడవరం,రావికమతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆవుకు వడ్డాది ప్రభుత్వ పశువుల ఆస్పత్రి వైద్యుడు శివకుమార్ చికిత్స చేశారు. అగ్ని ప్రమాదం వల్ల ఉపాధి పోవడంతో పాటు సుమారు మూడు లక్షలు వరకు ఆస్తి నష్టం జరిగినట్టు బాధితుడు గణేష్ తెలిపాడు.

బాధితుడిని పరామర్శించిన విప్ ధర్మశ్రీ

అగ్ని ప్రమాద వార్త తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సంఘటన స్థలానికి చేరుకుని, బాధితుడు గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు,నాయకులు కోవెల ఈశ్వరరావు,కోవెల జనార్దనరావు, మహేష్, దొండా అచ్చియ్యదొర, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం వద్ద సర్పంచ్ కోన లోవరాజు, పాలకవర్గ సభ్యులు

రావికమతం: కొత్తకోట మేజర్ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డులో శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ కోనలోవరాజు, ఇతర పాలక వర్గ సభ్యులు స్థానిక సాయిబాబా ఆలయం వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూడి దేవా, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

చీడికాడ: మండలంలోని మంచాల మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం వచ్చే నెల 6వ తేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్టు ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి శనివారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు.

బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి



వేచలంలో అవగాహన ర్యాలీలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి

దేవరాపల్లి: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి తెలిపారు. వేచలం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా బాల్య వివాహాలపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేచలం పీహెచ్‌సీ వైద్యాధికారి బి.హారిక పాల్గొన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసిన తల్లిదండ్రులతోపాటు ప్రోత్సహించిన పెద్దలు, కుటుంబ సభ్యులు కూడా శిక్షార్హులవుతారన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, తీసుకునే చర్యలపై గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి సూచించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై అవగాహన



బలిజపాలెం సభలో ఎన్నికల నియమావళి గురించి వివరిస్తున్న హెచ్‌సీ రమణ

రోలుగుంట: ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై గ్రామాల్లో ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. బలిజపాలెంలో రాజకీయపార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌సీ రమణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి వివరించారు. గ్రామాల్లో ఎక్కడా రాజకీయ ప్రచారబోర్డులు ఉండకూడదన్నారు. రాజకీయ పార్టీ జెండాలను తొలగిస్తున్న సిబ్బందికి సహకరించాలని కోరారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు యత్నించరాదని తెలిపారు. గిఫ్టులు, ఇతర సామగ్రి సరఫరాను ప్రోత్సహించినా, పంపిణీ చేసినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తామని అందరితో ప్రమాణం చేయించారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

నర్సీపట్నం/చోడవరం/బుచ్చెయ్యపేట: విద్యుత్ వినియోగదారులు ఆదివారం విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ఏపీఈపీడీసీఎల్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణ, వడ్డాది విద్యుత్‌శాఖ ఏడీ అప్పలనాయుడు, చోడవరం విద్యుత్‌శాఖ ఏడీఈ యు.కుమార్ గౌరీప్రసాద్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. సెలవు దినమైనప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు రోజు కావడంతో ఈనెల 31న బిల్లుల వసూలు కేంద్రాలన్నీ యథావిధిగా పనిచేస్తాయని తెలిపారు. వినియోగదార్లు తమ విద్యుత్ బిల్లులను, గత బకాయిలను చెల్లించవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు



కశింకోట: స్థానిక వేంకటేశ్వరస్వామి ధ్యాన మందిరంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని వజ్ర కవచం, పుష్పాలు, తులసి మాలలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు రేజేటి రామచరణాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

వైభవంగా కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట



కన్యకాపరమేశ్వరిని దర్శించుకుంటున్న భక్తులు

దేవరాపల్లి: జమ్మాదేవి పేట జంక్షన్‌లో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. భజనలు, పూజా కార్యక్రమాలతో ఆలయ ఆవరణలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

355 మందికి వైద్య పరీక్షలు

మాడుగుల రూరల్: సాగరం పంచాయతీ డి.సురవరంలో కింతలి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 355 మందికి వైద్య పరీక్షలు జరిపారు. ఇన్‌చార్జి వైద్యాధికారులు బొడ్డేడ రవితేజ, కె.ఎం.నాయుడు, ప్రత్యేక వైద్యులు సంతోష్ కుమార్, శ్రీనివాసరావు, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ పి.నాగలక్ష్మి రోగులను పరీక్షించి, మందులు అందజేశారు.